www.aksharadarbar.com
గురువారం 05, సెప్టెంబర్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :183 | పేజీలు : 05 | వెల : 05

ప్రపంచాన్ని మార్చేస్తున్న ఆవిష్కరణలు

- ఏఐతో సరికొత్త భవిష్యత్తును ఆవిష్కరిద్దాం ..
- 'గ్లోబల్ ఏఐ' సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

05

మా ఫోన్లు ట్యాప్ అవుతున్నాయి

హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

04

అజరా హాస్పిటల్లో ఉద్రిక్తత

- వైద్యం వికటించి మహిళ మృతి చెందిందని బంధువుల ఆందోళన
- న్యాయం చేయాలంటూ బాధితుల డిమాండ్

04

చెరువులను చెరబట్టారు..!

ప్రకృతి ప్రసాదమైన చెరువులను కొందరు అక్రమార్కులు చెరిపేస్తున్నారు. చెరువులు, కుంటలు అనే తేడా లేకుండా అక్రమార్కులు తమ కన్ను పడిందంటే చాలు దర్జాగా కబ్జా చేస్తున్నారు. ఇదంతా చూసి అధికారుల వంత పాడుతున్నారు. మరికొందరైతే చెరువుల్లో జేసీబీ, ట్రాక్టర్లతో అడ్డగోలుగా తవ్వుతూ గుల్ల చేస్తున్నారు. అర్థరాత్రుల్లో తవ్వకాలు చేపడుతుండగా ఇక్కడంతా అధికారులకు మామూలుగానే తీసుకుంటారన్న ఆరోపణలు లేకపోలేదు. అయితే కాటారం మండలకేంద్రంలో రోజు రోజుకు ల్యాండ్ వాల్యూ పెరుగుతుండడంతో కొందరి అక్రమార్కుల కన్ను జలవనరులపై పడుతున్న తీరు విమర్శలకు తావిస్తోంది. చెరువుల ఆక్రమణలకు ఇరిగేషన్, రెవెన్యూ శాఖల్లోని కొందరి అధికారుల చేతివాటముందని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. పట్టించుకోవాల్సిన ఆయా శాఖల సంబంధిత అధికారులు మాకెందుకు లే అన్నట్లుగా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

–అక్షర దర్బార్, కాటారం

05

- కబ్జా కోరల్లో కాటారం తిమ్మన్నకుంట, ఊరగుంట, ఎర్ర చెరువులు
- అడ్డగోలుగా మట్టి తవ్వకాలు
- హైడ్రా వ్యవస్థ తీసుకురావాలి అంటున్న ప్రజలు
- కనీసం కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు

దళంపై తూటా..

టార్గెట్ లచ్చన్న !

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్
- రఘునాథపాలెం అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు
- ఆరుగురు మావోయిస్టుల హతం
- మృతుల్లో అగ్రనేత, మణుగూరు ఏరియా కార్యదర్శి లచ్చన్న దంపతులు
- రెండు రోజుల కింద ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో 9మంది నక్సలైట్లు మృతి..
- లచ్చన్న కోసం కొద్దికాలంగా పోలీసుల ముమ్మర వేట
- ములుగు, భద్రాద్రి కొత్తగూడెం అడవుల్లో జల్లెడ
- పక్కా సమాచారం మేరకే ఆపరేషన్..!

02

మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

తెలంగాణలో తిరిగి పట్టు సాధించటం కోసం ప్రయత్నిస్తున్న మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గురువారం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. కరకగూడెం మండలం రఘునాథపాలెం మోతె అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు హతమయ్యారు. మృతుల్లో మావోయిస్టు అగ్రనేత, మణుగూరు ఏరియా కార్యదర్శి లచ్చన్న దంపతులు ఉన్నారు. మరో ఇద్దరు మావోయిస్టులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన మావోయిస్టులను మణుగూరు ఆస్పత్రికి తరలించారు.

— అక్షర దర్బార్, కొత్తగూడెం

ముస్తాబవుతున్న కాళోజీ కళాక్షేత్రం

05

హన్మకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవానికి ముస్తాబవుతోంది. పనులు చివరి దశకు చేరడంతో తుది మెరుగులు దిద్దుకుంటోంది. ఈనెల 9న ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా లాంఛనంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. –అక్షరదర్బార్, హన్మకొండ

ఆదిమూలంపై వేటు..

- రాసలీలల ఎమ్మెల్యేకు ఊహించని షాక్
- పార్టీ నుంచి సస్పెండ్ చేసిన టీడీపీ..

05

నిండుకుండలా నిజాంసాగర్..

జలాశయం మూడు గేట్లుఎత్తి 15 వేల క్యూసెక్కుల నీటి విడుదల

05

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

దళంపై తూటా..
టార్గెట్ లచ్చన్న!

- మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్
- రఘునాథపాలెం అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు
- ఆరుగురు మావోయిస్టుల హతం
- మృతుల్లో అగ్రనేత, మణుగూరు ఏరియా కార్యదర్శి లచ్చన్న దంపతులు
- రెండు రోజుల కింద ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో 9మంది నక్సలైట్లు మృతి..
- లచ్చన్న కోసం కొద్దికాలంగా పోలీసుల ముమ్మర వేట
- ములుగు, భద్రాద్రి కొత్తగూడెం అడవుల్లో జల్లెడ
- పక్కా సమాచారం మేరకే ఆపరేషన్..!

అక్షరదర్బార్, కొత్తగూడెం : తెలంగాణలో తిరిగి పట్టు సాధించటం కోసం ప్రయత్నిస్తున్న మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గురువారం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. కరకగూడెం మండలం రఘునాథపాలెం – మోతె అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు హతమయ్యారు. మృతుల్లో మావోయిస్టు అగ్రనేత, మణుగూరు ఏరియా కార్యదర్శి లచ్చన్న దంపతులు ఉన్నారు. మరో ఇద్దరు మావోయిస్టులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన మావోయిస్టులను మణుగూరు ఆస్పత్రికి తరలించారు. ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు గ్రేహౌండ్స్ పోలీసులు గాయపడగా, వీరిని చికిత్స నిమిత్తం భద్రాచలం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మరోవైపు, ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో పోలీసులు, గ్రేహౌండ్స్ దళాలు విస్తృతంగా గాలింపు చేపట్టాయి. ఈ గాలింపులో పోలీసులకు రెండు ఏకే 47లు, మూడు ఎస్ ఎల్ ఆర్ లు, పిస్టళ్లు, రివాల్వర్లు దొరికాయని భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. స్పెషల్ పార్టీ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు ఈ ఆపరేషన్ జరిగినట్లు తెలుస్తోంది. కాగా, రెండు రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 9 మంది మావోయిస్టులు హతంకాగా, తాజాగా కొత్తగూడెం జిల్లాలో ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోలు మృతిచెందడంతో పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలినట్లయింది. మృతులను కుంజా వీరయ్య అలియాస్ లచ్చన్నతో పాటు తులసి, శుక్రుడు, వెల్లదాం, దుర్గేష్, కటిగా పోలీసులు ధృవీకరించారు.

- దళాన్ని అడుగడుగునా వెంటాడి..

విశ్వసనీయ సమాచారం మేరకు... తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో లచ్చన్న దళం సంచరిస్తున్నట్లుగా పోలీసులకు పక్క సమాచారం అందింది. గోదావరి దాటి ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం నుంచి తెలంగాణ అడవుల్లో ప్రవేశించిన దళం కోసం పోలీసులు జల్లెడ పడుతూనే ఉన్నారు. భారీ వర్షాలు, వరదల కారణంగా వాగులు వంకలు పొంగి ప్రవహించడం, గోదావరి ఉధృతికి నక్సలైట్లు తిరిగి ఛత్తీస్‌గఢ్ వైపు వెళ్లలేదు. భద్రాద్రి, ములుగు జిల్లాల అడవుల్లో సంచరించడం నక్సల్స్ కు అనివార్యమైంది. ఈనేపథ్యంలోనే జూలై నెలాఖరున పోలీసులకు, మావోయిస్టులకు మధ్య ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. దామెరతోగు – కౌశెట్టివాయి అడవుల్లో జరిగిన ఈ ఎన్‌కౌంటర్లో దళసభ్యుడు మరణించాడు. దీంతో ఇక్కడ లచ్చన్న దళం సంచరిస్తున్నట్లు పోలీసులు ధృవీకరించారు. ఈ ఘటన తర్వాత లచ్చన్న దళంపై పోలీసులు గట్టి పట్టు బిగించినట్లు తెలుస్తోంది ఈక్రమంలోనే రెండు నెలలుగా లచ్చన్న దళాన్ని అడుగడుగునా వెంటాడుతున్న పోలీసులకు రఘునాథపాలెం అడవుల్లో పరిస్థితి అనుకూలించినట్లు సమాచారం. లచ్చన్న దళాన్ని పకడ్బందీగా మట్టుపెట్టడంలో పోలీసులు విజయం సాధించినట్లు భావిస్తున్నారు.

ఎకరాకు రూ.30 వేలు పరిహారం అందించాలి

ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

మాట్లాడుతున్న పెద్దారపు రమేష్

అక్షర దర్బార్, నర్సంపేట : భారీ వర్షాలతో వరంగల్ జిల్లాలో సుమారు లక్ష ఎకరాలు పంట నష్టం వాటిల్లిందని నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు కనీసం రూ.30 వేల పరిహారాన్ని అందించి ఆదుకోవాలని ఎంసీపీఐ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం చెన్నారావుపేట మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ మండల కార్యదర్శి జన్ను రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీపై ఆశతోనే రైతన్నలు రేవంత్ రెడ్డిని గెలిపించారని, ప్రభుత్వం కుంటి సాకులను చూపకుండా అర్హులందరికీ రుణమాఫీ చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు కన్నం వెంకన్న, హత్యా నాయక్, జన్ను సాంబయ్య, శీను, గోర్మియా, కళావతి పాల్గొన్నారు.

ఆత్మీయ వీడుకోలు

అక్షర దర్బార్ మల్హర్ : చిన్నతూండ్ల ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు బెజుగం సతీష్ కుమార్ ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం గురువారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు సతీష్ కుమార్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఐడీ కార్డు, టై, బెల్ట్, వాటర్ బాటిల్లు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు బెజుగం సతీష్ కుమార్, పినుమల్ల నరసింగం బహుకరించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు మల్క భాస్కరరావు, సాంబయ్య, రమాదేవి, మాజీ సర్పంచులు కోట లావణ్య శ్రీనివాస్, పులిగంటి మమతా నరసయ్య, నాంపల్లి మల్లయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకోవాలి

ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి

విరాళాలు సేకరిస్తున్న విద్యార్థులు

అక్షర దర్బార్,తొర్రూరు: వరదల విధ్వంసంతో సర్వం కోల్పోయి సాయం కోసం ఎదురుచూస్తున్న బాధితులను ఆదుకోవాలని తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి కోరారు. వరద బాధితుల సహాయార్థం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని వ్యాపార సముదాయాల్లో విద్యార్థులు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ...అకాల వర్షాలతో లక్షల మంది అభాగ్యుల జీవితాలు తలకిందులయ్యాయని, జలవిలయంతో రోడ్డున పడ్డ బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సంక్షోభ సమయంలో చేయి చేయి కలపాల్సిన అవసరం ఉందని, అందుకు ఎన్ఎస్ఎస్ కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ, అధ్యాపకులు సువర్ణ, ఉప్పలయ్య, నరసయ్య, అన్నపూర్ణ, రామ్ బ్రహ్మాచారి, అనిత, శివ, రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయమే మేలు..

- ఆర్గానిక్ పంటల సాగు ద్వారా రైతులకు అధిక లాభాలు
- త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి
- తాళ్లపూసపల్లి గ్రామంలో పర్యటన
- స్వయం సహాయక బృందాలు, సేంద్రియ సాగు విధానం పరిశీలన
- గవర్నర్‌కు ఘన స్వాగతం పలికిన కలెక్టర్, ఎస్పీ

మాట్లాడుతున్న గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

అక్షరదర్బార్, కేసముద్రం : ప్రస్తుత కాలంలో ప్రకృతి వ్యవసాయం చాలా అవసరమని, ఆర్గానిక్ పంటల సాగు ద్వారా రైతులకు అధిక లాభాలు వస్తాయని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి గురువారం కేసముద్రం మండలంలో పర్యటించారు. తాళ్లపూసపల్లి గ్రామంలో అభినవ్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వయం సహాయక బృందాలు,సేంద్రియ వ్యవసాయం సాగు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌తోపాటు పలువురు అధికారులు ఘన స్వాగతంపలికారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ... ప్రధానమంత్రి డ్రోన్ పథకం ద్వారా సులభతరమైన పద్ధతిలో వ్యవసాయం చేయడం కోసం సబ్సిడీ ద్వారా డ్రోన్ తదితర పరికరాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత కాలంలో ప్రకృతి వ్యవసాయం చాలా అవసరమని, ఆర్గానిక్ పంటల సాగు ద్వారా రైతులకు అధిక లాభాలు వస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరు సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన పంటను తీసుకోవాలని, తద్వారా ఆరోగ్యంగా దృఢంగా ఉంటారని తెలిపారు. పూర్వకాలంలో ఇదే పద్ధతులను కొనసాగించారన్నారు. పాడి, పశు సంపద కలిగిన కుటుంబాలు చాలా సంతోషంగా ఉంటాయని అన్నారు. త్రిపుర ఇతర రాష్ట్రాలలో ఆర్గానిక్ పంటలకు అధిక ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. ప్రధానమంత్రి సేంద్రియ, ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన చేసే ప్రతి కార్యక్రమాల్లో ఆర్గానిక్‌తో కూడిన వంటకాలు కల్పిస్తారని అన్నారు. అంతకుముందు డ్రోన్ టెక్నాలజీతో ఆధునిక వ్యవసాయ పద్ధతులను చేపడుతున్న గుర్రం, మమత, కుంట అమృతను అభినందించారు. కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆర్డీవో అలివేలు, కార్యక్రమం నిర్వాహకులు జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెత్తా చెదారంతో

చెన్నకేశ్వరస్వామి ఆలయం

- తీవ్ర దుర్గంధంతో భక్తుల ఇక్కట్లు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు

అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణంలోని ప్రముఖ క్షేత్రం పరకాల పట్టణంలోని పూర్వం నుండి భక్తుల ఇలవేల్పు అయిన చెన్నకేశ్వర స్వామి ఆలయం మున్సిపాలిటీ అధికారుల నిరాధారణకు గుర్రై నేడు చెత్తా చెదారంతో భక్తులు గుళ్లోకి వెళ్లలేని పరిస్థితిలో నెలకొంది. ప్రతి సంవత్సరం పరకాల పట్టణంలోని మహిళలు మొదటగా చెన్నకేశ్వర స్వామి ఆలయంలోని బతుకమ్మలు ఆడడం వానవాయితిగా వస్తుంది. అలాంటి ఆలయం నేడు చెత్త చేదారంతో పేరుకుపోయి నీరు నిల్వ ఉండి కంపు వాసన రావడంతో భక్తులు ముక్కు మూసుకునే పరిస్థితి ఏర్పడింది. దేవాలయానికి వెళ్లాలంటే ముక్కు మూసుకొని వెళ్లాల్సి వస్తుందని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ అధికారులు వర్షాకాలంలో పరకాల పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఉన్న అటువైపు వెళ్ళట్లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో వరద నీరు చేరి దోమలు ఈగలు వాలుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా పరకాల మున్సిపాలిటీ అధికారులు ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి భక్తులకు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

మురుగు నీటితో దుర్గంధంగా మారిన ఆలయ పరిసరాలు

గీసుగొండ ప్రభుత్వ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలి

- పీడీఎస్ యూ ఆధ్వర్యంలో విద్యార్థుల నిరసన
- మధ్యాహ్నం భోజనం అమలు : మర్రి మహేష్

అక్షర దర్బార్ సంగెం : సంగెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్ యూ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకుడు మర్రి మహేష్ మాట్లాడుతూ.. కాలేజీలో విద్యార్థినులకు సరైన వాష్ రూమ్స్ లేవని, తరగతులు మొదలై మూడు నెలలు కావస్తున్నా ఇంతవరకు విద్యార్థులకు టెక్ట్స్ బుక్స్ ఇవ్వలేదని, కాలేజీకి సరైన దారి లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ప్రభుత్వం స్పందించి కళాశాలలో సమస్యలను పరిష్కరించడంతో పాటు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలనీ వారు కోరారు.

నిరసన తెలుపుతున్న కళాశాల విద్యార్థులు

ఏఎస్పీ కిషన్ ను సన్మానిస్తున్న ఫొటోగ్రాఫర్స్

ఏఎస్పీని కలిసిన జిల్లా ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్

అక్షర దర్బార్, భూపాలపల్లి: 25 ఏళ్ల క్రితం భూపాలపల్లి ఎస్సైగా పని చేసి, ఉన్నత పదవులను అధిరోహించి జయశంకర్ జిల్లా కు అడిషనల్ ఏఎస్పీగా పదోన్నతిపై వచ్చిన ఏఎస్పీ బోనాల కిషన్ ను జిల్లా ఫొటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎండీ రఫీ, కోశాధికారి నూతల రవికుమార్, నెరెల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోపరాజు రాజు, మండల కోశాధికారి అముదాల మహేందర్, కోరె సదానందం, మల్లేష్, ఇమ్రాన్, తోట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు అందుబాటులో ఉండాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, భూపాలపల్లి: విధుల నిర్వహణలో భాగంగా వైద్యుల ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం చిట్యాల మండల కేంద్రంలోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో రోగులను కలిసి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. గర్భిణుల జాబితా సేకరించి నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, వైద్యులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

రోగులను వివరాలు అడుగుతున్న కలెక్టర్

కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ..

191 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే గండ్ర

అక్షర దర్బార్ ,భూపాలపల్లి: భూపాలపల్లి నియోజకవర్గంలోని మున్సిపాలిటీ, భూపాలపల్లి రూరల్, రేగొండ, గోరికొత్తపల్లి, చిట్యాల, మొగుళ్లపల్లి మండలాలకు చెందిన 191 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ కింద రూ.1,91,22,156 విలువైన చెక్కులను గురువారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. పేద ప్రజలకు అండగా కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ నిలుస్తుందని అన్నారు.

భారీ వర్షానికి పెంకుటిల్లు నేలమట్టం..

అక్షర దర్బార్, పరకాల : గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షానికి శాయంపేట మండలం సూర్య నాయక్ తండా గ్రామానికి చెందిన జరుపుల బాలు పెంకుటిల్లు పూర్తిగా నేలమట్టం అయిందని బాధితులు తెలిపారు. కూలిపోయే సమయానికి ఆ ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని స్థానికులు తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే, అధికారులు తమ ఇళ్లను పరిశీలించి తమకు న్యాయం చేయాలని వారు వేడుకుంటున్నారు.

నేలమట్టమైన పెంకుటిల్లు ముందు బాధితులు

మాట్లాడుతున్న బీసీ సంఘం నాయకులు

అంబేడ్కర్ సెంటర్ లో బస్ షెల్టర్ నిర్మించండి

అక్షర దర్బార్, భూపాలపల్లి: భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ దగ్గర ఆర్టీసీ బస్సు షెల్టర్ లేకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీసీ సంఘం నాయకులు భీమనాథుని సత్యనారాయణ తెలిపారు. మెజార్టీ ప్రయాణికులు అంబేద్కర్ సెంటర్ నుండి గోదావరిఖని, హన్మకొండ ఇతర ప్రాంతాలకు వెళ్తారని, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ వెంటనే స్పందించి అంబేద్కర్ సెంటర్ దగర బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు బుర్ర రాజన్న గౌడ్, సంపత్ యాదవ్, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత..

అక్షర దర్బార్,కేసముద్రం : మండలంలోని కొత్తూరు (పెద్ద మోరితండ) గ్రామానికి చెందిన లకావత్ దేశాయ్ గురువారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ వార్డు సభ్యులు బానోత్ కిషన్ నాయక్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, రూ.ఐదువేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ... గ్రామంలో నిరుపేద కుటుంబాలకు తన వంతుగా సాయం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సారంపెల్లి సంజీవ రెడ్డి, కంటిపూడి అరుణ్, ఆర్ఎంపీ జాని, వాంకుడోత్ బాషా, ప్రభాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న కిషన్ నాయక్

నర్సంపేటలో ప్రిన్సిపాల్ రామరాజును సన్మానిస్తున్న విద్యార్థులు

తొర్రూరు సిద్ధార్థ హైస్కూల్ లో..

భూపాలపల్లి సంఘమిత్ర కళాశాలలో..

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

- జిల్లా వ్యాప్తంగా సర్వేపల్లికి ఘన నివాళి
- పాఠశాలల్లో ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు
- పలుచోట్ల క్రీడా పోటీలు

డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ జయంతిని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలి

అక్షర దర్బార్,మహాదేవపూర్ : విద్యార్థులు క్రమశిక్ష ణతో కూడిన విద్యను అభ్యసిస్తే ఉన్నత లక్ష్యాలను ఛేదిం చవచ్చని మహాదేవపూర్ ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, కళాశాలలో ప్రిన్సిపాల్స్ నాలి నర్సయ్య, జున్ను విజయ్ కుమార్ అన్నారు. గురువారం కళాశాల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమాల్లో అధ్యాపకులు శ్రీనివాస్, మాధవి, రాజు, రజిత, అబ్దుల్ గని, ప్రసాద్, రమేష్, సంధ్య, శ్వేత పాల్గొన్నారు.

సంఘమిత్ర కళాశాలలో..

అక్షర దర్బార్, భూపాలపల్లి: సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకోవాలని సంఘమిత్ర కళాశాల ప్రిన్సిపాల్ ఎలుగూరి హరికృష్ణ అన్నారు. గురువారం రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ, పీజీ కళాశాలలో కరస్పాండెంట్ గుర్రపు రవీందర్ అధ్యక్షతన, ప్రిన్సిపాల్ హరికృష్ణ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో లెక్చరర్స్ మొగిలి, నరేందర్, రాజేష్, ఆనంద్, రవీందర్, నరేష్, ప్రవీణ్, రాజు, మమత, అనూష, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర

అక్షర దర్బార్, నర్సంపేట : ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర అని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ అండ్ర రాజేంద్ర ప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం బాలాజీ విద్యాసంస్థల్లో గురు పూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్య క్రమానికి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటా నికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్ర మంలో కోశాధికారి డాక్టర్ వనజ, టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

శ్రీ వేద పాఠశాలలో..

అక్షర దర్బార్, పరకాల : శాయంపేట మండలం పెద్ద కోడెపాకలోని శ్రీ వేద పాఠశాలలో హెచ్ఎం విజయ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి హెచ్ఎం విజయ్ పూలమాలలు వేసి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు విద్యార్థుల సంక్షేమం కోసం వారిని బావి భారత పౌరులుగా తీర్చి దిద్దాలని కోరారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయు లను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేద, ప్రియాంక, శ్రీవాణి, సల్మా, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

సిద్ధార్థ హైస్కూల్ లో..

అక్షర దర్బార్,తొర్రూరు: డివిజన్ కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పాఠశాల కరస్పాండెంట్ ముత్తినేని జయప్రకాష్ అధ్యక్ష తన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ గురువులను సత్కరించి సన్మానం చేశారు. అనంతరం సిద్ధార్థ హైస్కూల్ చైర్మన్ ముత్తినేని సోమేశ్వరరావు మాట్లాడుతూ...డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు పని చేయాలని సూచించారు. విద్యార్థుల ఆటపాటలు అందరిని ఆకట్టుకున్నాయి.

అక్షర స్కూల్లో ప్రిన్సిపాల్ జ్యోతిని సన్మానిస్తున్న చైర్మన్ దంపతులు

శ్రీ వేద పాఠశాలలో..

మహాదేవపూర్ జూనియర్, డిగ్రీ కళాశాలలో

మా ఫోన్లు ట్యాప్ అవుతున్నాయ్

హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

అక్షరదర్బార్, కరీంనగర్ : తన ఫోన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ట్యాప్ చేస్తోందని హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపిం చారు. ప్రతి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ ఫోన్లను ట్యాప్ చేస్తున్నారన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కరీంన గర్ సీపీ ఫోన్ కూడా ట్యాప్ అవుతోందని ఆరోపించారు. మానకొండూరు సీఐకి కాన్ఫరెన్స్ పెట్టడం లేదని మంత్రి, ఎమ్మెల్యేకు ఎలా తెలుసు ? ప్రజలకు రక్షణ కల్పించే పోలీసుల ఫోన్లను ట్యాప్ చేయడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు కాంగ్రెస్ పార్టీవి కావు.. అవి ప్రజల సొమ్ము అన్నారు. ఎన్నికల్లో ఓట మిపాలైన అభ్యర్థి చెక్కులు పంచుతుండటం సిగ్గుచేటన్నారు. దీనిపై హైకోర్టుకు వెళ్తానని, సీపీ ఫోన్ ట్యాపింగ్‌కు గురైనపుడు కేంద్రమంత్రి బండి సంజయ్ ఎందుకు స్పందించడం లేదని, దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేశారు.

అజరా హాస్పిటల్లో ఉద్రిక్తత

- వైద్యం వికటించి మహిళ మృతి చెందిందని బంధువుల ఆందోళన
- న్యాయం చేయాలంటూ బాధితుల డిమాండ్

అక్షరదర్బార్, హన్మకొండ: హన్మకొండలోని ములుగు రోడ్డు వద్ద గల అజరా హాస్పిటల్‌లో వైద్యం వికటించి మహిళ మృతిచెందింది. దీంతో దవాఖాన ఎదుట మహిళ తరుపు బంధువులు ఆందోళనకు దిగడం ఉద్రిక్తతకు దారితీసింది. బంధువుల కథనం మేరకు... గుండెకు సంబంధించిన చికిత్స నిమిత్తం సదరు మహిళ అజరా హాస్పిటల్‌లో జాయిన్ అయింది. ఆపరేషన్ అనంతరం మహిళ మృతిచెందింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే మహిళ మృతి చెందిందని మృతిరాలి బంధువులు ఆందోళన చేపట్టారు. తమకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు. పోలీసులు రంగప్రవేశం చేసి బంధువులతో చర్చలు జరపడంతో శాంతించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

- కబ్జా కోరల్లో కాటారం తిమ్మన్నకుంట, ఊరగుంట,ఎర్ర చెరువులు
- చెరువుల నుండి అడ్డగోలుగా మట్టి తవ్వకాలు
- హైడ్రా వ్యవస్థను తీసుకురావాలంటున్న ప్రజలు
- కనీసం కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు

చెరువులని.. చెరిపేస్తున్నారు..!

అక్షర దర్బార్, కాటారం : ప్రకృతి ప్రసాదమైన చెరువులను కొందరు అక్రమార్కులు చెరిపేస్తున్నారు. చెరువులు, కుంటలు అనే తేడా లేకుండా అక్రమార్కులు తమ కన్ను పడిందంటే చాలు దర్జాగా కబ్జా చేస్తుండగా వంతు పాడడం అధికారుల వంతు అవుతుంది. మరికొందరైతే చెరువుల్లో జేసీబీ, ట్రాక్టర్లతో అడ్డగోలుగా తవ్వుతూ గుల్ల చేస్తున్నారు. అర్ధరాత్రుల్లో తవ్వకాలు చేపడుతుండగా ఇక్కడంతా అధికారులకు మామూలుగానే తీసుకుంటారన్న ఆరోపణలు లేకపోలేదు. అయితే కాటారం మండలకేంద్రంలో రోజు రోజుకు ల్యాండ్ వాల్యూ పెరుగుతుండడంతో కొందరి అక్రమార్కుల కన్ను జలవనరులపై పడుతున్న తీరు విమర్శలకు తావిస్తోంది. చెరువుల ఆక్రమణలకు ఇరిగేషన్, రెవెన్యూ శాఖల్లోని కొందరి అధికారుల చేతివాటముందని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. పట్టించుకోవాల్సిన ఆయా శాఖల సంబంధిత అధికారులు మాకెందుకు లే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని పలు ప్రజాసంఘాల నాయకులు ఆరోపణలు చేస్తున్నారు.

కబ్జా కోరల్లో తిమ్మన్నకుంట, ఎర్ర గుంట, ఊర చెరువులు

కాటారం మండలకేంద్రంలోని తిమ్మన్నకుంట, ఎర్ర గుంట, ఊర చెరువులు కబ్జా కోరల్లో చిక్కుకున్నాయి. రాబోయే తరాలకు అందిచాల్సిన ప్రకృతి ప్రసాదమైన చెరువులను స్వార్థ ప్రయోజనాల కోసం ఇప్పటి తరం అక్రమార్కులు ఆక్రమిస్తుండగా వేచి చూస్తుండడం అధికారుల వంతైంది. ఆయా చెరువుల విస్తీర్ణం, వైశాల్యం, హద్దులు గూగుల్ మ్యాప్ లో పకడ్బందీగా ఉండగా అవేమి తమను ఏం చేయలేవని కొందరు బడాబాబులు కనిపించిన చెరువు జాగనల్లా కబ్జా చేస్తూ వ్యవస్థలో తమ స్టామినా ఏంటో తెలుసుకోండని ఛాలెంజ్ విసురుతున్నారు. చెరువులకు ప్రత్యేకమైన హద్దులు ఉండగా వాటి హద్దులు మీరి బడాబాబులు బాజాప్తా ఇళ్లు నిర్మించుకోగా సంబంధిత అధికారులు చోద్యం చూశారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో కాటారం మండలకేంద్రంలో చెరువుల ఆక్రమణలపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు జోడు శ్రీనివాస్, రామిల్ల కిరణ్, జక్కు శ్రావణ్లు కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కాటారం మండలకేంద్రంలో చెరువులను కొందరు వ్యక్తులు చెరబట్టిన తీరుపై హైడ్రా వ్యవస్థ కాటారం మండలంలోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు.

కనీసం కన్నెత్తి చూడని అధికారులు

కాటారం నడిబొడ్డున్నే చెరువులు ఉండగా వాటి కబ్జాకు పాల్పడుతున్న తీరుపై పట్టించుకోవాల్సిన సంబంధిత ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు కనీసం కన్నెత్తి చూసిన పాపాన పోలేదని కాటారం ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆక్రమణలదారులు ముందస్తు సమాచారంతో పాటు ముడుపులు ఇస్తుండడంతోనే ఇటువైపు చూడట్లదేని వారు ఆరోపిస్తున్నారు. సక్రమంగా విధులు నిర్వర్తించాల్సిన సదరు సంబంధిత అధికారులు రోజూ కార్యాలయానికి వచ్చామా.. నామమాత్రపు విధులు నిర్వర్తించామా.. ఎంచక్కా కారులో చెక్కేసేమా.. అనే విధంగా ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల తీరు కొనసాగుతున్నదని ఆరోపణలు గుప్పుమంటున్నాయి.చెరువుల ఆక్రమణలు, మట్టి పూడికతీతలపై సీరియస్గా ఉన్న రేవంత్రెడ్డి హైడ్రా వ్యవస్థను తీసుకురాగా అలాంటి ఘటనలకు పాల్పడే ఎంతటి వారినైనా వదలకుండా చర్యలు తీసుకుంటున్న తీరు అందరికీ తెలిసిన విషయమే.ఈ నేపథ్యంలో కాటారం మండలకేంద్రంలో కబ్జాకు గురైన చెరువుల తీరుపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.కాగా చెరువుల కబ్జాపై కాటారం మండలంలోని ప్రజాసంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు,సామాన్య ప్రజలు చెరువు ఆక్రమణల తీరుపై త్వరలోనే సీఎం రేవంత్రెడ్డి దృష్టికి తీసుకుపోనున్నట్లు సమాచారం.

సదస్సును ప్రారంభిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

ప్రపంచాన్ని మార్చేస్తున్న ఆవిష్కరణలు

ఏఐతో సరికొత్త భవిష్యత్తును ఆవిష్కరిద్దాం ..

'గ్లోబల్ ఏఐ' సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

అక్షరదర్బార్, హైదరాబాద్ : సరికొత్త ఆవిష్కరణలు ప్రపంచాన్ని మార్చాయని తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి అన్నారు. నేటి తరం అద్భుత ఆవిష్కరణ ఏఐ అని కొనియాడారు. హైదరాబాద్లోని హెచ్ఐసీసీలో రాష్ట్ర ఐటీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్లోబల్ ఏఐ' సదస్సుకు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హైదరాబాద్లో జీపీయూ ఆధారిత ఏఐ క్లౌడ్ ఏర్పాటులో భాగస్వామ్యంలో సదస్సులో చర్చించారు. ఈసందర్భంగా రేవంత్ మాట్లాడారు. కొత్త ఆవిష్కరణలు ప్రజల జీవితాల్లో మార్పులు తెస్తాయని, అవి ఆశలతోపాటు భయాన్నీ తీసుకొస్తాయన్నారు. విప్లవాత్మక మార్పులకు హైదరాబాద్ మాదిరిగా ఏ నగరమూ సిద్ధంగా లేదన్నారు. ఏఐ ద్వారా భవిష్యత్తుకు బలమైన పునాది వేశామని అన్నారు. అంతా కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును ఆవిష్కరిద్దాం అని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు డిక్లరేషన్ లో చెప్పినట్టే ఏఐకి మొదటి ప్రాధాన్యత ఇస్తూ పెట్టబడిదారులను ఆహ్వానిస్తున్నామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఏఐ రంగంలో పరిజ్ఞానం ఉన్నవారికి అవకాశాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని సీఎం అన్నారు. అనంతరం సీఎం రేవంత్రెడ్డి ఏఐ రోడ్ మ్యాప్ను ఆవిష్కరించారు. ఈ సదస్సుకు ఐటీశాఖ మంత్రి శ్రీధర్బాబు, వివిధ ఐటీ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు.

ఆదిమూలంపై వేటు..

రాసలీలల ఎమ్మెల్యేకు ఊహించని షాక్

పార్టీ నుంచి సస్పెండ్ చేసిన టీడీపీ..

అక్షరదర్బార్, అమరావతి : టీడీపీ మహిళా కార్యకర్తతో అసభ్యంగా ప్రవర్తించిన తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను తెలుగుదేశం పార్టీ సస్పెండ్ చేసింది. ఈ మేరకు టీడీపీ హైకమాండ్ ప్రకటన విడుదల చేసింది. వివిధ మాద్యమాల్లో సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం మహిళను లైంగికంగా వేధించారని వస్తున్న ఆరోపణలను తీవ్రంగా పరిగణిస్తూ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగింది.. అని టీడీపీ ప్రధాన కార్యాలయం నుంచి ప్రకటన విడుదలయ్యింది. కాగా.. ఆరోపణలు తీవ్రత దృష్ట్యా ముందు సస్పెండ్ చేసి తరువాత వివరణ తీసుకోవాలని హైకమాండ్ నిర్ణయం తీసుకుంది. గురువారం ఉదయం నుంచి ఆదిమూలం వ్యవహారానికి సంబంధించి పెద్ద ఎత్తున కథనాలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని సీనియర్ నేతలు, అధికారులు.. సీఎం నారా చంద్రబాబుకు తెలియజేయగా ఆయన సీరియస్గా తీసుకున్నారు. కఠిన చర్యలు తీసుకోవాలని.. మరోసారి ఇలాంటి తప్పుడు పనులు చేయడానికి భయపడేలా ఆ చర్యలు ఉండాలని ఆదేశించారు. దీంతో.. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రధాన కార్యాలయం నుంచి గంటల వ్యవధిలోనే ప్రకటన వచ్చేసింది.

నిండుకుండలా నిజాంసాగర్..

అక్షరదర్బార్, కామారెడ్డి: నిజాంసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. ఎగువన కురిసిన వర్షాలతో జలాశయానికి భారీగా వరద చేరుతోంది. దీంతో మూడు గేట్లు ఎత్తి 15 వేల క్యూసెక్కుల నీటిని మంజీరా నదిలోకి విడుదల చేస్తున్నామని జలవనరులశాఖ అధికారులు తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టం 1,405 అడుగులు. ప్రస్తుతం 1,404 అడుగులకు చేరుకుందని అధికారులు వెల్లడించారు.



ముస్తాబవుతున్న కాళోజీ కళాక్షేత్రం

హన్మకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవానికి ముస్తాబవుతోంది. పనులు చివరి దశకు చేరడంతో తుది మెరుగులు దిద్దుకుంటోంది. ఈనెల 9న ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా లాంఛనంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు అధికార యంత్రాంగం అలర్ట్ అయింది. కళాక్షేత్రంలోపల పెండింగ్ పనులతోపాటు బయట రహదారి మరమ్మతు పనులు చేపడుతున్నారు.

—అక్షరదర్బార్, హన్మకొండ